ఆన్‌లైన్ సేవల్లో అంతరాయం
ఖాతాదారులకు తప్పని ఇబ్బందులు

మహ్మద్‌నగర్‌లో మూసేసిన బ్యాంకు వద్ద ఖాతాదారుల పడిగాపులు

నిజాంసాగర్, జనవరి 25: మహ్మద్‌నగర్‌లోని యూనియన్ బ్యాంకులో తరుచూ ఆన్‌లైన్ సేవల్లో అంతరాయం ఏర్పడుతుంది. దీంతో ఖాతాదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రెండు రోజులుగా ఆన్‌లైన్ సేవలు అందడం లేదని బ్యాంకులో లావాదేవీలు నిలిపివేశారు. ఖాతాదారులు బ్యాంకు ఎదుట పడిగాపులు కాస్తున్నారు. బుధవారం నుంచి గురువారం మధ్యాహ్నం వరకు సేవలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఖాతాదారులు వాపోయారు. నెలలో పది రోజుల వరకు ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించి తమ ఇబ్బందులు తొలగించాలని ఖాతాదారులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా పోటీలు

దేశాయిపేట్ ప్రభుత్వ పాఠశాలలో పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

బాన్సువాడ రూరల్, జనవరి 25 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దేశాయిపేట్, బోర్లం, కోనాపూర్, హన్మాజీపేట్, తాడ్కోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతోపాటు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులను ప్రదానం చేయనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

గణతంత్ర వేడుకలకు ముస్తాబు

బీబీపేట్/గాంధారి, జనవరి 25 : బీబీపేట్, గాంధారి మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను సిబ్బంది ముస్తాబు చేశారు. మండల కేంద్రంలో తహసీల్, ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్, ఐకేపీ తదితర కార్యాలయాలను ముస్తాబు చేయించారు. విద్యార్థులతో మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాను ప్రాక్టీస్ చేయించారు. కార్యాలయాలు, తరగతి గదులకు మూడు రంగుల కాగితాలను అతికించారు.

పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, జనవరి 25 : ఫిబ్రవరిలో నిర్వహించే ఇంటర్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు 7,650, వొకేషనల్ విద్యార్థులు 1,500 మంది, ద్వితీయ సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 8,034 కాగా వొకేషనల్ విద్యార్థులు 1,110 మంది పరీక్షలకు హాజరు కానున్నారని అన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు ప్రాక్టికల్ పరీక్షలు రెండు సెక్షన్లలో ఉదయం, మధ్యాహ్నం జరుగుతాయన్నారు. 16న ఇంగ్లిష్ ప్రాక్టికల్స్, 19న ఎన్విరాన్‌మెంట్ పరీక్షలు ఉంటాయన్నారు. థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 14 వరకు జరుగుతాయని చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణకు కామారెడ్డి, బాన్సువాడ, బిచ్కుందలో 500 కేంద్రాల్లో నిర్వహించనున్నామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్షల సమయానుకూలంగా బస్సులు నడపాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పోలీసులు భద్రత కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో ఎస్పీ సింధూశర్మ, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర, ఇంటర్మీడియేట్ నోడల్ అధికారి షేల్ సలాం, అధికారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత

మత్తు పదార్థాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. సులభంగా డబ్బులు సంపాదించవచ్చనే ఆలోచనతో యువత అక్రమంగా మత్తు పదార్థాలను రవాణా చేస్తున్నారని అన్నారు. మత్తుకు యువత బానిసలవుతున్నారని, ఆదిలోనే గుర్తించి అరికట్టాలని అధికారులకు సూచించారు. కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయడంపై గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ సింధూశర్మతో కలిసి అధికారులతో చర్చించారు. గంజాయి సాగు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, కల్లులో అల్ఫాజోలెం కలుపకుండా కల్లు డిపోలపై గట్టి నిఘా పెట్టాలన్నారు. సమావేశంలో డీఈవో రాజు, ట్రాన్స్‌కో ఎస్ఈ రమేశ్‌బాబు, డీఏవో భాగ్యలక్ష్మి, వైద్య శాఖ ప్రతినిధులు వేణుగోపాల్, పద్మజా, సీడబ్ల్యూసీ చైర్మన్ సత్యనారాయణ, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రాజారెడ్డి, ఎఫ్ఆర్‌వో రమేశ్, డీఎస్పీ ప్రకాశ్, రవాణా శాఖ ఎంఐ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో విలువైనది ఓటు హక్కు

- ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
- జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించిన అధికారులు

జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన చౌరస్తాల్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఉద్యోగులు, విద్యార్థులు కలిసి ర్యాలీలు తీశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని అన్నారు.

– నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 25

బాన్సువాడలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో భుజంగరావు

ఎల్లారెడ్డి గాంధీచౌక్‌లో విద్యార్థుల మానవహారం

ఎల్లారెడ్డిలో సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న ఆర్డీవో ప్రభాకర్

భిక్కనూరు మండలం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డోంగ్లీలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

పట్టణాభివృద్ధికి సహకరించాలి

పన్ను వసూలు చేస్తున్న అధికారులు

బాన్సువాడ టౌన్, జనవరి 25 : ప్రజలు పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరారు. మార్చి 31వ తేదీ వరకు పన్ను చెల్లించాలన్నారు. ఇంటి, కుళాయి పన్నులు కట్టని వారి కోసం పట్టణ పరిధిలో గురువారం మున్సిపల్ అధికారులు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు అధికారులు విఠల్, మోహన్, శ్రీనివాస్, బిల్ కలెక్టర్లు సురేందర్, సయ్యద్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

సెవెన్ హిల్స్ దవాఖానలో వైద్య శిబిరం

బాన్సువాడ టౌన్, జనవరి 25 : పట్టణంలోని సెవెన్ హిల్స్ దవాఖాన ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ నర్సింహ కట్ట ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా సుమారు 150 మందికి వైద్య పరీక్షలను నిర్వహించడంతోపాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. బాన్సువాడ సెవెన్ హిల్స్ దవాఖాన డాకర్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వెంకట్రాంరెడ్డికి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న రెడ్డి సామాజిక వర్గం ప్రతినిధులు

కామారెడ్డి, జనవరి 25 : వెంకట్రామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలో రెడ్డి ఐక్యవేదిక కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి రెడ్డి సామాజికవర్గం ప్రతినిధులు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నాగర్తి చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ రెడ్డి, భీమ్‌రెడ్డి, మల్లారెడ్డి, గంగారెడ్డి, రాంరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపన్యాస పోటీలో ప్రతిభ

బిచ్కుంద, జనవరి 25: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలో బిచ్కుంద విద్యార్థిని బి.రేణుక ప్రతిభ చూపింది. బిచ్కుంద డిగ్రీ కాలేజీలో చదువుతున్న ఆమె జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని సాధించింది. కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ఆమెకు బహుమతిని అందజేశారని కాలేజీ ప్రిన్సిపాల్ చంద్రముఖర్జీ తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కామారెడ్డి రూరల్, జనవరి 25 : కామారెడ్డిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ గురువారం క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, అంబేద్కర్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లన్న, టౌన్ ప్రధాన కార్యదర్శి జొర్రిగల నర్సయ్య పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
శాఖ పేరు : న్యూ టౌన్ కామారెడ్డి
చిరునామా- NGO's కాలనీ, కామారెడ్డి - 503111

స్వాధీనతా ప్రకటన - (స్థిరాస్తి కొరకు)
{రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 15,39,370.68/- (పదిహేను లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల డబ్బై రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత(లు) : శ్రీ గంగాకిషన్ ఒరగంటి, తండ్రి రాజయ్య,** ఇం.నం. 1-12-303/3, సైలానీ బాబా కాలనీ, కామారెడ్డి - 503111, ఫోన్ నం. 8885517169. **సహ - రుణగ్రహీత(లు) : శ్రీమతి ఒరగంటి పద్మ, భర్త. గంగాకిషన్ ఒరగంటి,** ఇం.నం. 1-12-303/3, సైలానీ బాబా కాలనీ, కామారెడ్డి-503111, ఫోన్ నం. 8885517169. **హామీదారు(లు) : శ్రీ గుజజాల మనోహర్, తండ్రి యాకోబ్,** ఇం.నం.3-6-108, హరిజనవాడ, కామారెడ్డి-503111, ఫోన్ నం. 9701368740 వారిని కోరుతూ **18.10.2023 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.

రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **24 జనవరి, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు , సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 18.10.2023 నాటికి **రూ. 15,39,370.68/- (పదిహేను లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల డబ్బై రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు తేదీ నాటికి ఇతర ఛార్జీలతో సహా వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి శాఖ** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:
M.C. మరియు M.P కామారెడ్డి, Z.P. నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా కామారెడ్డి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ పరిధిలో నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి మండలం, కామారెడ్డి టౌన్, సైలానీ బాబా కాలనీ వద్ద గల విస్తీర్ణం ఉత్తరం నుండి దక్షిణం: 60.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర: 27.0 అడుగులు, మొత్తం విస్తీర్ణం 1620 చ.అడుగులు (180.0 చ.గజాలు), 150.48 చ.మీటర్లకు సమానమైనది, దీనిలో RCC రూఫ్ ప్లింత్ ఏరియా విస్తీర్ణం 955.0 చ.అడుగులు, LP No. 616/85 ప్రకారం సర్వే నం. 865/EEలో గల ఖాళీ ప్లాట్ నం.4, తూర్పు పార్శ్వ పై నిర్మించిన బ్లాక్ నం.12, వార్డ్ నం.1లో M.C. H.No.1-12-303/3 కలిగిన RCC రూఫ్డ్ ఇల్లు, **సరిహద్దులు: తూర్పు:** ఖాళీ ప్లాట్ నం.5, **పడమర:** షబానా అంజుమ్ ప్లాట్ నం.4 పడమర పోర్షన్, **ఉత్తరం:** 39.00 అడుగుల వెడల్పు రోడ్, **దక్షిణం:** ఖాళీ ప్లాట్ నం.12.

తేది: 24-01-2024
ప్రదేశం: కామారెడ్డి
సం/- అభీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
శాఖ పేరు : న్యూ టౌన్ కామారెడ్డి
చిరునామా- NGO's కాలనీ, కామారెడ్డి - 503111

స్వాధీనతా ప్రకటన – (స్థిరాస్తి కొరకు)
{రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 10,44,312.30/- (పది లక్షల నలభై నాలుగు వేల మూడు వందల పన్నెండు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత(లు) : శ్రీ భూమ్‌రావుగారి రాధాకృష్ణారావు, తండ్రి భూమ్‌రావుగారి గణపతిరావు,** ఇం.నం. 1-56, దేవన్‌పల్లి, కామారెడ్డి-503111, ఫోన్ : 9177535307. **సహ-రుణగ్రహీత(లు): శ్రీమతి షీతల్ సూరి, భర్త బి. రాధాకృష్ణారావు,** ఇం.నం. 1-56, దేవన్‌పల్లి, కామారెడ్డి - 503111. ఫోన్ : 9177535307, **హామీదారు: శ్రీ జాగిర్ వెంకటేశ్వర్లు, తండ్రి బాగయ్య,** ఇం.నం. 5-3-642, విద్యానగర్ కాలనీ, కామారెడ్డి-503111, తెలంగాణ వారిని కోరుతూ **05.10.2023 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేశారు.

రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **24 జనవరి, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 31.08.2023 నాటికి **రూ. 10,44,312.30/- (పది లక్షల నలభై నాలుగు వేల మూడు వందల పన్నెండు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** మరియు తేదీ నాటికి ఇతర ఛార్జీలతో సహా వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి శాఖ** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:
రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా కామారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, G.P. దేవన్‌పల్లి మరియు M.P. కామారెడ్డి పరిధిలో కామారెడ్డి మండలం & జిల్లా, దేవన్‌పల్లి గ్రామం, ప్రభుత్వ హైస్కూల్ ఎదురుగా గల బిట్ 'A' విస్తీర్ణం ఉత్తరం నుండి దక్షిణం: 25.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర: 55.0 అడుగులు, మొత్తం విస్తీర్ణం 1375.0 చ.అడుగులు (152.7 చ.గజాలు)=127.72 చ.మీటర్లు దీనిలో RCC ప్లింత్ ఏరియా 1166.81 చ.అడుగులు LP No. 6/2005, తేది: 15.09.2005 ప్రకారం సర్వే నం. 110/1A2, 110/1/1, 110/3, 110/1/2, 111/1, 112/2& 113/2లో గల ఖాళీ ప్లాట్ నం. 64 పై నిర్మించిన బ్లాక్ నం.4లో RCC రూఫ్ ఇంటి నం. 4-127 మరియు **సరిహద్దులు: తూర్పు:** 25-00 అడుగుల వెడల్పు రోడ్, **పడమర:** ఖాళీ ప్లాట్ నం. 61, **ఉత్తరం:** ఖాళీ ప్లాట్ నం. 63, **దక్షిణం:** రాధాకృష్ణారావు ఇంటి నం. 4-128(ఇప్పుడు), ఖాళీ ప్లాట్ నం. 65(గతంలో)

తేది: 24-01-2024
ప్రదేశం: కామారెడ్డి
సం/- అభీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జాతీయ రహదారి విస్తరణ కోసం భూముల పరిశీలన

రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు, జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

నిజాంసాగర్, జనవరి 25: మెదక్-బోధన్ జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం మహ్మద్‌నగర్ మండల కేంద్రంతోపాటు తున్కిపల్లి, బుర్గుల్, కొమలంచ, నర్వ గ్రామ శివారు ప్రాంతాల్లోని భూములను జాతీయ రహదారి అధికారులతోపాటు ఆర్‌అండ్‌బీ ఏఈఈ శ్రీధర్, జడ్పీ మాజీ చైర్మన్ రాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మెదక్ నుంచి బోధన్ వరకు జాతీయ రహదారి పనులు చేపట్టనున్నామని తెలిపారు. మహ్మద్‌నగర్ మండలంలో విస్తరణ కోసం భూములు అవసరం ఉండగా అటవీ, రెవెన్యూ, పట్టా భూములు ఎన్ని ఎకరాలు ఉన్నాయని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. అటవీ, రెవెన్యూ శాఖల నుంచి క్లియరెన్స్ రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రహదారికి ఇరువైపులా 50 ఫీట్లతో విస్తరణ చేయనున్నామని, మూల మలుపులు లేకుండా విస్తరణ ఉంటుందన్నారు.

'ఉపాధి' ని సద్వినియోగం చేసుకోవాలి

కూలీలతో మాట్లాడుతున్న ఏపీవో ధర్మారెడ్డి

రామారెడ్డి, జనవరి 25: కూలీలు ఉపాధి పనులకు రావాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో పాశపు ధర్మారెడ్డి, సిబ్బంది పిలుపునిచ్చారు. మండలంలోని గోకుల్ తండా, మోషంపూర్, పోసానిపేట్ గ్రామాల్లో గురువారం ఆయన ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కూలీలకు సూచించారు. టీఏ జగదీశ్వర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరీక్షలు అంటే భయపడొద్దు

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈవో వెంకటేశం

ఎల్లారెడ్డి, జనవరి 25: విద్యార్థులు పరీక్షలు అంటే భయపడొద్దని మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు. భయపడితే చదివిన విషయాలు కూడా గుర్తుకు రావన్నారు. ఎల్లారెడ్డిలోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో గురువారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ధైర్యంగా ఉండాలని సూచించారు. తమకు వచ్చిన సమాధానాలను ముందుగా రాయాలని, దీంతో మంచి మార్కులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రాని సమాధానాల గురించి ఆలోచిస్తే వచ్చిన జవాబులు కూడా మరిచిపోయే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారిణి సుశీల, ఉపాధ్యాయ బృందం, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

మోతెలో ఉచిత పశు వైద్య శిబిరం

పరీక్షిస్తున్న పశువైద్యుడు

ఎల్లారెడ్డి, జనవరి 25: లింగంపేట మండలంలోని మోతె గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో జిల్లా పశు వైద్యాధికారి నరసింహారావుతో పాటు స్థానిక డాక్టర్ రవి కుమార్, పశు వైద్య సిబ్బంది పాల్గొని పశువులను పరీక్షించారు. శిబిరంలో సర్పంచ్ ఏలేటి రాంరెడ్డి, ఎంపీటీసీ జగదాంబా సిద్ధిరాములు, రైతులు పాల్గొన్నారు.

టై, బెల్టులు పంపిణీ చేస్తున్న ప్రవీణ్

టై, బెల్టులు పంపిణీ

ఎల్లారెడ్డి, జనవరి 25: నాగిరెడ్డిపేట మండలంలోని చీనూరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు చకిలం ప్రవీణ్ గురవారం టై, బెల్టులను ఉచితంగా పంపిణీ చేశారు. చకిలం సుశీలమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు వీటిని అందజేసినట్లు తెలిపారు. హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీలత, నాగలత, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి

జీపీ రికార్డును తనిఖీ చేస్తున్న డీపీవో శ్రీనివాస్‌రావు

నిజాంసాగర్, జనవరి 25: మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు గురువారం సందర్శించారు. ముందుగా డిమాండ్ రిజిస్టర్‌తోపాటు పన్నుల వసూలు, ఖర్చులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వంద శాతం పన్నులు వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామాల్లో చెత్త సేకరించే ట్రాక్టర్ నిర్వహణ, పారిశుద్ధ్యం, క్లోరినేషన్, తాగునీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోనే అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలను అందించాలన్నారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి గంగారాం తదితరులు ఉన్నారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

రామారెడ్డి, జనవరి 25: మండలంలోని ఉప్పల్‌వాయి ఎస్టీ హాస్టల్‌లో గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని 135 మంది విద్యార్థులను వైద్య సిబ్బంది పరీక్షించారు. పలువురికి చర్మవ్యాధి ఉన్నట్లు గుర్తించి లోషన్, మాత్రలు అందజేశారు. డాక్టర్ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మెట్రిన్ మమత, వైద్య సిబ్బంది భీమ్, గంగవ్వ, చంద్రకళ, ఆశ క్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

బిచ్కుంద, జనవరి 25: బిచ్కుందలో లయన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఓం ప్రకాశ్ 40 మందిని పరీక్షించి ఎనిమిది మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. వారిని ఆపరేషన్ నిమిత్తం బోధన్